# 20th Meeting of SCO Council of Heads of Government

November 24, 2021

## ఎస్‌సీఓ ప్రభుత్వాధినేతల (సీహెచ్‌జీ) మండలి 20వ సమావేశం

నవంబర్ 24, 2021

షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) ప్రభుత్వాధినేతల (సీహెచ్‌జీ) మండలి 20వ సమావేశం 2021 నవంబర్ 25న కజకిస్థాన్ అధ్యక్షతలో నూర్-సుల్తాన్‌లో వర్చువల్ పద్ధతిలో జరగనుంది. ఈ సమావేశానికి భారత్ తరఫున విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ ప్రాతినిధ్యం వహించానున్నారు.

ఎస్‌సీఓ సీహెచ్‌జీ సమావేశం ప్రతి సంవత్సరం జరుగుతుంది అలాగే సంస్థ యొక్క వాణిజ్యం మరియు ఆర్థిక అజెండాపై చర్చలు జరపడంతో పాటు తన వార్షిక బడ్జెట్‌ను ఆమోదిస్తుంది. ఈ సమావేశానికి ఎస్‌సీఓ సభ్య దేశాలు, పరిశీలక దేశాలకు సంబంధించిన ప్రభుత్వాధినేతలు, ఎస్‌సీఓ సెక్రటరీ జనరల్, ఎస్‌సీఓ ప్రాంతీయ ఉగ్రవాద నిరోధక వ్యవస్థ (ర్యాట్స్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, తుర్క్మెనిస్థాన్ మరియు ఇతర ఆహ్వానిత అతిథులు హాజరవుతారు.

ఈ ప్రాంతంలోని వివిధ ఎస్‌సీఓ కార్యకలాపాలు/చర్చల యంత్రాంగాలు అదేవిధంగా ఎస్‌సీఓ కార్యాచరణ ప్రణాళికకు లోబడి ఇతర బహుళపక్ష సహకారాల్లో భారత్ చురుగ్గా పాలుపంచుకుంటోంది.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.